## తారక రామారావు

—తెలుగు కథాసమితి (న్యూజెర్సీ)వారి 1985 మినీకథల పోటీలో రు.100/-లు బహుమతి పొందిన రచన




# కరణంపోటు

కరణం పాపయ్య ఇల్లు ఊరి మధ్యలో వుంది. ఇంట్లో పెద్ద వేప చెట్టు. ఆ చెట్టు క్రింద కరణీకం కరారావుడీ కాక ముందు కచేరీ ఉండేది. పడక కుర్చీలో విక్రమార్క మహారాజులా కూర్చుంటే, మునసబు ప్రక్కనే కుర్చీలో సామంతరాజులా కూర్చుండేవాడు. మొతాదు, మాబు, సైన్యాధిపతిలా, బాగా క్రరతో నిలబడి వుండేవాడు. ఇక పెట్టోళ్ల వెంకడూ, దాపీదూ భటులు ఆలా వక్రం తెప్పాడు పాపయ్య ఆ వేపచెట్టు క్రింద కొన్నేళ్లగా!

రోజులు మారాయి! గ్రామాధికారులు, మాజీ మహారాజులైనారు. కవిలె కట్ట పొయ్యేసరికి మునసబు వెంకటాచలం, 'పోతే పోయింది. పెంట' అని చేతులు దులుపుకుని వ్యవసాయం చేసుకోసాగాడు. కరణం పాపయ్యకు ఏం చెయ్యాలో తోచడంలేదు.

కరణీకం పొయ్యేసరికి అధికారం పోయింది. దాంతో పాడి ఆవులాంటి ఆదాయం పోయింది. ఇది వరకు తెల్లారిందగ్గర్నుంచీ కరణంగారితో మాట్లా డేందుకు రైతులు పల్లెజనం చేతులు గట్టుకు వేచి ఉండేవాళ్లు.

"ఏమొయ్! మీ మిరపతోట బాగుందే" అనంటే చాలు, ఆ పొలం యజమాని మర్రోజు కల్లా ఓ బుట్టెడు పండు మిరపకాయలు పంపేవాడు. అలాగే కందులు, మినుములు ఇలా గ్రామ కంఠంలో ఏ పంట పండితే అందులో కరణంగారికి భాగముండేది.

ఇక పొలం కొలతలు, దస్తావేజులు వ్రాయడం, బ్యాంకువారిచ్చే అప్పులకు, పొలం వివరాలు అందిం చడం, ప్రోనోట్లు వ్రాయడం, నీటి తగాదాలు, ఇలా పాపయ్యకు చేతినిండా పని వుండేది.

కరణంగారు పైపంచె వేసుకుని కత్తెరమార్కు సిగరెట్ కాలుస్తూ ఊళ్లో గుండా నడుస్తుంటే ఆడవాళ్లు గుమ్మాలు దాటి వచ్చేవారు కాదు. మగాళ్లు ఏ పని చేస్తున్నా ఆపి నమస్కారం పెట్టాల్సిందే. లేకపోతే కరణం ఎక్కడో మెలికి పెట్టి దెబ్బకొట్టాడన్నమాటే. నరం మీద కురుపులా సలపరింత పెట్టేవాడు కరణం. పాపయ్య పగబడితే! అందుకే కరణం పాపయ్యంటే ఊళ్లో జనానికి భక్తికన్నా భయం ఎక్కువ.

క్రొత్తగా ముండమోసినందువల్ల కరణం బయ టకు రావడం లేదు. వేపచెట్టు క్రింద మంచం వాల్చుకుని దీర్ఘాలోచనలో ఉంటున్నాడు.

పెళ్లి చెయ్యాల్సిన ఆడపిల్లలిద్దరున్నారు బంతి చెట్లలా ఎదిగి. కొడుకుని డొనేషన్ కట్టి ఇంజనీరింగ్‌లో చేర్పించాడు. మొన్నటికి మొన్న ఇంట్లో తిండి ఖర్చు తగ్గేలా లేదు. వెధవప్పగారు పుట్టింట్లోనే మకాం. ఆమెకు పిల్లలేరు. ఆస్తీ లేదు. మొదట్నుంచీ రెండు కూరలు, పప్పు పచ్చడీ, ముద్ద ముద్దకూ నెయ్యి, గంట గంటకీ చిక్కటి పాలతో కాఫీ త్రాగడం రోజూ ఏదో పిండివంట, వచ్చేవాళ్లు, పొయ్యేవాళ్లు -- దేవిడీలా జరుగు దలకు అలవాటుబడ్డ కుటుంబం.

ముందెలా?

ఉన్నది రెండెకరాలు!

మరో పని చెయ్యడంరాదు!

ఇంట్లో ఖర్చు తగ్గదు!

ఊళ్లో పలకరించే దిక్కు లేదు! పైగా, కుర్రోళ్లు కరణపోడు వేస్తున్నాడోయ్! అని నవ్వడం ఎగతాళిగా.జడ్జీగా బతికినవాడు, ముద్దాయి అయితే ఎలా వుంటుందో అలా అయింది కరణం పాపయ్య పరిస్థితి.

ఆలోచిస్తూనే వున్నాడు. రాత్రింబవళ్లు ఆ వేప చెట్టు క్రింద పడుకుని ఏం చెయ్యాలి- ఎలా బతకాలీ అని?

రాత్రిళ్లు కరణం ఇంటి ముందు రచ్చబండ దగ్గర జనం చేరి ఎన్నికల గురించి పార్టీల గురించి చర్చలు-నవ్వులు.

ఎండాకాలం. జనానికి పనీ పాటలు లేవు. చొల్లు కబుర్లకు, సినిమాలు, రాజకీయాలు! రోజూ ఊకదంచినట్లు చర్చలు అర్ధరాత్రిదాకా!

కరణానికి భవిష్యత్తు గుర్తుకొచ్చి నిద్ర పట్టదు. నిద్రపట్టే సమయానికి రచ్చ బండ దగ్గర అరుపులు కేకలు ఇకఇకలు పకపకలు.

ఆలోచిస్తూ ఆలోచిస్తునే ఉన్నాడు కరణం పాపయ్య. వెన్నెల రోజులు పోయి అమాశరోజులొచ్చాయి. రచ్చ బండ దగ్గర రోజు రోజుకూ చర్చల్లో వేడి వాడి అందుకుంటున్నాయి. అయినా మాటలు తప్ప చేతులు కలవటంలా.

ఎండాకాలం కనుక అర్ధరాత్రి దాటితే గాని ఊళ్లో కరెంటు రాదు. రచ్చబండ దగ్గర చర్చలు మంచి వేడిగా ఉన్నాయి ఆ రోజు.

కరణం పాపయ్య ఆ రోజన తెంపు చేసుకున్నాడు. ఇంట్లో అంతా నిద్రలో ఉన్నారు. పాపయ్య లేచి పెద్ద బొంగు తీసుకుని ప్రహరీ గోడమీదుగా బలంగా విసిరేశాడు, బయట రచ్చబండ దగ్గర ఉన్న జనం మీదకు.

అంతే!

—బొంగు ఇరువక్షాలకూ ఒకేసారి తగిలింది. ఎదటి పక్షం కొట్టిందని ఇరుపక్షాలు ఆ రాత్రి అందిన ఆయుధాలతో కొట్టుకున్నారు. తలలు పగిలాయి. తెల్లారే సరికి ఇరుపక్షాల్లోను సమంగా క్షతగాత్రులు తేలారు.

ఆరోజు కరణం గడ్డం గీసుకుని ఇస్త్రీ గుడ్డలేసుకుని కత్తెర మార్కు సిగరెట్ కాలుస్తూ మళ్లీ సింహాసనం ఎక్కాడు.

ఒక పక్షం కరణం దగ్గరకొచ్చారు. చేతులు కట్టుకుని డబ్బుమూటతో ఆనాకొడుకులు అంతు తేల్చాలి. డబ్బు గురించి భయం లేదు. మీరు ముందుండి నడపాలి అనీ విన్నవించుకున్నారు.

కరణం పాపయ్య నవ్వాడు. నవ్వి మాస్తారుగా నా తడాఖా, అవతలవాళ్లు ఈ దెబ్బతో మట్టి కరవాలి అన్నాడు ప్రకాశముగా. మనసులో అనుకున్నాడు. "మీ పనీ అంతె అవుతుందిలే." ఆ తర్వాత కరణం కూతుళ్ల పెళ్లిళ్ళు ఘనంగా చేశాడు. కొడుకు ఇంజనీరింగు పూర్తి చేశాడు. కేసు నడుస్తూనే వుంది ఇంకా.

కరణంమాయ తెలుసుకున్నోడు మున్సబు ఒక్కడే. అతను తోడుదొంగే కనుక ఆయన ఎవరికీ చెప్పలేదు చెప్పడు. నోరు జారితే కరణం పోటు పొడుస్తాడన్న భయంతో.


# తలనొప్పు లెన్నెన్నో



# చికిత్స ఒకటి!

# అనాసిన్

## దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగాఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో.



మేనర్స్ అనాసిన్

భారతదేశపు నం.1 నొప్పిని నివారించే ఔషధం

* Licensed user of T.M.: Geoffrey Manners & Co. Ltd.

GM-2-84 TL